బీసీల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలి

- మేకపోతుల నరేందర్ గౌడ్

హిమాయత్‌నగర్, జూన్ 7: రాష్ట్రంలోని బీసీల సంక్షేమం, అభ్యున్నతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. హిమాయత్‌నగర్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలు సామాజిక, రాజకీయ, ఉద్యోగ రంగాల్లో ఎదిగేందుకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. బీసీలకు అన్ని రంగాల్లో తీరని అన్యాయం జరుగుతుందని చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పలు కోర్సులకు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 7: ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ కాలేజ్ ఆఫ్ ఫైన్‌ఆర్ట్స్ అండ్ మీడియా ఎడ్యుకేషన్ (డీడీఎంఎస్ కోఫేమ్)లో వివిధ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల చైర్‌పర్సన్ డాక్టర్ రమాప్రభ, ప్రిన్సిపాల్ కె. విజయ తెలిపారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఈ కోర్సులను అందించనున్నట్లు చెప్పారు. బీఏ కర్ణాటక సంగీతం (ఫుల్ టైం), ఎంఏ కర్ణాటక సంగీతం (పార్ట్ టైం ఇన్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్) కోర్సులలో చేరేందుకు కేవలం మహిళలే అర్హులని పేర్కొన్నారు. కర్ణాటక వోకల్‌లో ఒక సంవత్సరం బ్రిడ్జి కోర్సు, డెవోషనల్ మ్యూజిక్ (సంకీర్తన)లో ఆరు వారాల సర్టిఫికెట్ కోర్సు, వీణ, వయోలిన్, కీబోర్డ్, ఫ్లూట్‌లలో ఒక సంవత్సరం సర్టిఫికెట్ కోర్సు, సౌందర్య లహరి, ఆర్‌జే, వాయిస్ ఓవర్, యాక్టింగ్, యాంకరింగ్, న్యూస్ రీడింగ్, రిపోర్టింగ్, ఎడిటింగ్, డబ్బింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో సర్టిఫికెట్ కోర్సు, టెక్చర్ ఆర్ట్, రెసిన్ ఆర్ట్, లిప్పన్ ఆర్ట్, క్యాండిల్ మేకింగ్, తంజావూర్ పెయింటింగ్, కార్టూనింగ్, డాల్స్ మేకింగ్, క్రోచెట్, స్టోరీ టెల్లింగ్ విత్ ఫ్లాష్ కార్డ్స్, బ్యూటీషియన్, హెయిర్ స్టైల్స్, కౌన్సెలింగ్ ఫర్ చిల్డ్రెన్ అవేర్‌నెస్ తదితర అంశాల్లో సర్టిఫికెట్ కోర్సులను అందిస్తున్నట్లు చెప్పారు. ఈ అన్ని కోర్సుల్లో చేరేందుకు మహిళలతో పాటు పురుషులు కూడా అర్హులని వివరించారు. ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఇతర వివరాలకు 944176 8811, 9393949415 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

ఎస్పీఆర్ హిల్స్ నుంచి బోరబండ వెళ్ళే రోడ్డులోని జీవీపీ పాయింట్‌లో చెత్త తొలగిస్తున్న సిబ్బంది (నాడు)

ఎస్పీఆర్ హిల్స్ నుంచి బోరబండ వెళ్ళే రోడ్డులో చెత్త తొలగించిన జీవీపీ పాయింట్ వద్ద డీసీ సేవా ఇస్లావత్, ఇతర అధికారులు. (నేడు)

జీవీపీల తొలగింపులో మహిళ పాత్ర క్రియాశీలకం

పాదుపు సంఘాల కృషి అధికారుల అభినందన

జూబ్లీహిల్స్, జూన్ 7: చెత్త ద్వారా హాని కల్గించే పాయింట్ల తొలగింపులో ఎంతో మార్పు వచ్చింది. జీవీపీ (గార్బేజ్ వుల్నెరబుల్ పాయింట్స్)లను తొలగించే క్రమంలో మహిళా సంఘాల పాత్ర క్రియాశీలకంగా మారింది. యూసుఫ్‌గూడ సర్కిల్‌లో గత నెల 18న మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించి జీవీపీల నిర్మూలనలో భాగస్వామ్యం వహించాల్సిందిగా అధికారులు కోరారు. అందుకు తగ్గట్టుగా పనిచేసిన పాదుపు సంఘాల మహిళలు శానిటేషన్ సిబ్బందితో మమేకమై సమన్వయంతో 10 జీవీపీలలో చెత్త పడకుండా చర్యలు తీసుకున్నారు. సర్కిల్ వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తున్న 2296 మందిని గుర్తించి పలువురికి జరిమానాలు విధించడంతో పాటు వారికి అవగాహన కల్పించి స్వచ్ఛ ఆటోలకు అనుసంధానం చేశారు. దీంతో నిర్దేశిత జీవీపీ పాయింట్లలో చెత్త పడటం లేదు. ఈ మేరకు ఎస్పీఆర్ హిల్స్ నుంచి బోరబండ వెళ్ళే రోడ్డులో చెత్త తొలగించిన జీవీపీ పాయింట్‌ను శుక్రవారం యూసుఫ్‌గూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళల కృషిని అభినందించారు. కార్యక్రమంలో ఈఈ రాజ్ కుమార్, యూసీడీ డీపీఓ వెంకట కిషన్ రావు, ఏఎంఓహెచ్ డాక్టర్ కవిత, ఈఈ రాజ్ కుమార్, ఎస్ఎస్ విజయ్ కుమార్, సీఓలు ప్రశాంత్, వెంకటయ్య, శ్రీనివాస రావు, ఆర్‌పీలు పాల్గొన్నారు.

కలుపు నివారణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి: ఆర్కే మాలిక్

వ్యవసాయ యూనివర్సిటీ, జూన్ 7: ఆరుగాలం కష్టించి పండించే సాగులో కలుపు పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని అఖిల భారత కలుపు నివారణ విభాగం యొక్క శాస్త్రవేత్త డా. ఆర్కే మాలిక్ అన్నారు. ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సమావేశపు మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పంటలలో కలుపు యాజమాన్యంపై సదస్సు నిర్వహించారు. విశ్వవిద్యాలయం యొక్క డైరెక్టర్ డా. పి.రఘురామిరెడ్డి మారిన వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వివిధ పంటలలో కలుపు యాజమాన్య పద్ధతులు నూతన పోకడలను అనుసరిస్తూ చేపట్టాలని సూచించారు. రసాయన ఎరువులు, పురుగు మందులకు బదులుగా సేంద్రీయ ఎరువులు, కషాయాలను ప్రోత్సహించాలని సూచించారు. తెలంగాణ దక్షిణ మండలి డైరెక్టర్ డా. ఎం.మల్లారెడ్డి, కలుపు మొక్కల నివారణపై పరిశోధనలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అఖిల భారత ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. ఆర్పీ దూబే, డా. ఎస్కే జాలాలి, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రముఖ శాస్త్రవేత్తలు, డా. టి.రాంప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

మణికొండ, జూన్ 7: పేద విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు తమ వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందిస్తున్నానని మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం గూడూరు గ్రామానికి చెందిన కె.బాలు మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మినగర్ కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైనా పిల్లలు మాత్రం చదివిస్తున్నాడు. కే.బాలు కూతురు కె.వాణి మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ఫలితాల్లో 9.5 జీపీఏ సాధించిందన్నారు. విద్యార్థిని కాలేజీలో చదువుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాకూడదని భావించి తన వంతు బాధ్యతగా రూ.25 వేల ఆర్థిక సహాయం అందించామన్నారు. రానున్న రోజుల్లో సైతం నిరుపేదలను ఆదుకునేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు సి.బీరప్ప, నాయకులు ఈ.నర్సింగరావు, శివ రాంరెడ్డి, రంగబాబు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలపై దృష్టి పెట్టండి

ప్రధాన కార్యదర్శి టీఎంబీ బుచ్చిరాజు

సమావేశంలో మాట్లాడుతున్న బుచ్చిరాజు, చిత్రంలో తదితరులు

ఖైరతాబాద్, జూన్ 7: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన టీబీపీ ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలపై దృష్టి పెట్టాలని అసోసియేషన్ ఫర్ ఏపీ పెన్షనర్స్ సెటిల్డ్ ఇన్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి టీఎంబీ బుచ్చిరాజు కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు చేసి పదవీ విరమణ పొందిన తర్వాత హైదరాబాద్‌లో స్థిరపడ్డామని, అయితే, మాజీ సీఎం జగన్ ప్రభుత్వ హయాంలో పెన్షనర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, పీఆర్సీ, కరువు భత్యాలు బాకీలు ఇవ్వకపోవడం, వేతన సవరణ చేయకపోవడంతో పాటు పెన్షన్లలో కోత విధించారన్నారు. ఆ విధానాలకు వ్యతిరేకంగానే ఉద్యోగులు, పెన్షనర్లు ఏపీలోని ప్రభుత్వాన్ని దింపారని తెలిపారు. ప్రస్తుతం, సీఎంగా బాధ్యతలు తీసుకుంటున్న చంద్రబాబు పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని, రిటైర్మెంట్ జీవితాలు ప్రశాంతంగా గడిపేలా చొరవ తీసుకోవాలని కోరారు. సమావేశంలో సంఘం గౌరవాధ్యక్షులు జి. పూర్ణచంద్రారావు, సలహాదారులు కేఎస్ఆర్ ఆంజనేయులు, సహ కార్యదర్శులు రవీంద్ర నాథ్, భార్గవ, శారదాంబ పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే వివేక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి'

హిమాయత్‌నగర్, జూన్ 7: చెన్నూరు ఎమ్మెల్యే జి.వివేక్ వెంకటస్వామికి మంత్రి వర్గంలో చోటు కల్పించాలని వివేక్ సైనిక్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాలకోటి సత్యనారాయణ సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీతో వివేక్ వెంకటస్వామి కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని, సామాజిక సేవా రంగాల్లో ఆయన సేవలందిస్తున్నారని గుర్తు చేశారు. త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో వివేక్ వెంకటస్వామికి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ ప్రతినిధులు మోహన్‌రావు, సుధాకర్, సంపత్, ఎంఏ సిద్ధికి పాల్గొన్నారు.

మంచిరేవులలో బడిబాటలో పాల్గొన్న నార్సింగి మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

మంచిరేవులలో బడిబాట.

మణికొండ, జూన్ 7: విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నార్సింగి మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. మంచిరేవుల ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించడం ద్వారా ఉత్తమ విద్యార్థులుగా ఎదుగుతారన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అంతా కృషి చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పద్మా వీరారెడ్డి, ఉపాధ్యాయులు రవి, రాములు, మాజీ వార్డు సభ్యులు దామోదర్ రెడ్డి, శ్రీరాములు, గండయ్య, కృష్ణ పాల్గొన్నారు.

మణికొండ ప్రభుత్వ పాఠశాలలో బడిబాట

మణికొండ మండల పరిషత్ ఉన్నత పాఠశాలతో నిర్వహించిన బడిబాటలో పాల్గొన్న అధికారులు, ఉపాధ్యాయులు

మణికొండ, జూన్ 7: మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మణికొండ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏఎంవో) జయచంద్రారెడ్డి, మండల నోడల్ ఆఫీసర్ (ఎంఎన్ఓ) విజయ్ కుమార్‌లు హాజరయ్యారు. బడి ఈడు పిల్లలను తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగనాయక్, మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్ద షాపూర్ ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటుతున్న లక్ష్మీ నివాస్, తదితరులు

ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటాలి

టీఎస్ఎస్‌వో రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్

శంషాబాద్ రూరల్, జూన్ 7: ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటాలని టీఎస్ఎస్‌వో రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలం పెద్ద షాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, ఆశా వర్కర్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటాలన్నారు. సమాజంలో సమూల మార్పులు తీసుకువచ్చే శక్తి విద్యార్థులలో ఉంటుందని వివరించారు. విద్యార్థులు, ప్రజలు సామాజిక స్పృహను అలవర్చుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. చెట్లను నాటితే భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చెట్లు లేకపోతే వాతావరణం కాలుష్యంగా ఏర్పడి సమాజంలో మానవ జీవన ప్రమాణాలు ప్రశ్నార్థకంగా మారుతాయన్నారు. అందుకు ప్రతి ఒక్కరు ఒక చెట్టును నాటి భవిష్యత్తు తరాలకు బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోండి



పీ అండ్ టీ కాలనీలో మసీద్ ముందు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసిన కాలనీ వాసులు

బండ్లగూడ, జూన్ 7: వర్షాకాలం సమీపించిన మీదట ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సోషల్ వర్క్ అసోసియేషన్ సభ్యులు నదీమ్, నరేందర్ బాబులు పేర్కొన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పిండ్ టీ కాలనీలో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని డీ బ్లాక్ మసీద్ వద్ద ఇంకుడు గుంతలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటకుండా ఉండేందుకు ఇంకుడు గుంతలు దోహదం చేస్తాయన్నారు. ఇంటి ముందు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి అందులోకి వర్షపు నీరు వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ నిర్వాహకులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు యూ టర్న్ మూసివేత

రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐ కిరణ్ కుమార్

మైలార్‌దేవపల్లి, జూన్ 7: రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు యూ టర్న్‌లను మూసివేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐ కిరణ్ కుమార్ వెల్లడించారు. మైలార్‌దేవపల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్‌లో యూ టర్న్ కారణంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని నవ యువ యూత్ క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐ కిరణ్ కుమార్‌ను కలిసి సమస్యను వివరించారు. దీనికి స్పందించిన సీఐ శుక్రవారం బాబుల్‌రెడ్డినగర్‌లోని యూ టర్న్‌ను దిమ్మెల సహాయంతో మూసి వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాన రహదారిపై యూ టర్న్ కారణంగా తరచు వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని శాశ్వత పరిష్కారం కోసం ఈ యూటర్న్‌ను మూయించడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

బాబుల్‌రెడ్డినగర్ వద్ద యూ టర్న్‌ను దిమ్మెల సహాయంతో మూసి వేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఖైరతాబాద్ నియోజకవర్గంలో 196 మందికి చెక్కులు

బంజారాహిల్స్, జూన్ 7: ఖైరతాబాద్ నియోజకవర్గంలో పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే దానం నాగేందర్ చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని లేక్ వ్యూ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో షేక్‌పేట మండల పరిధిలోని 115 మందికి, ఖైరతాబాద్ మండల పరిధిలోని 81 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ, పేదల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు ప్రక్రియను వేగవంతం చేస్తామన్నారు. ఎన్నికల కోడ్ ముగిసినందున నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై దృష్టి పెట్టనున్నామన్నారు. కార్యక్రమంలో షేక్‌పేట తహసీల్దార్ అనితారెడ్డి, కార్పొరేటర్ వనం సంగీతా యాదవ్, మాజీ కార్పొరేటర్ భారతీ నాయక్, కాంగ్రెస్ నాయకులు అరుణ్ కుమార్, రాములు చౌహాన్, మహేందర్‌బాబు, మహేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

కాలనీ పార్కును పరిశీలిస్తున్న అధికారులు, సంక్షేమ సంఘంక నేతలు

పార్కులకు బల్దియా అధికారుల పరిశీలన

కాలనీ సంక్షేమ సంఘం ఆహ్వానం మేరకు..

ఎర్రగడ్డ, జూన్ 7: కాలనీ సంక్షేమ సంఘం ఆహ్వానం మేరకు ఎర్రగడ్డ డివిజన్ రాజీవ్‌నగర్ కాలనీలోని పార్కులను బల్దియా అధికారులు శుక్రవారం పరిశీలించారు. యూసుఫ్‌గూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సేవా నాయక్, ఈఈ రాజ్ కుమార్‌తో పాటు సిబ్బంది పిల్లల పార్కు, రెండో పార్కును పరిశీలించి అక్కడి సమస్యల గురించి తెలుసుకున్నారు. పిల్లల పార్కులో చిన్నారులు ఆడుకునేందుకు అనుగుణంగా ఇసుకను వేయించాలని, రెండో పార్కులో టైల్స్‌ను ఏర్పాటు చేయాలని కాలనీ అధ్యక్షుడు వినయ్ సాగర్ అధికారులను కోరారు. అదే విధంగా రెండు పార్కులలో మొక్కలు నాటితే బాగుంటుందని వివరించారు. పార్కుల అభివృద్ధికి కాలనీ సంక్షేమ సంఘం తరపున పూర్తి సహకారాన్ని అందిస్తామని వారు పేర్కొన్నారు. అధికారుల వెంట సంక్షేమ సంఘం నాయకులు భుజంగరావు, బద్రుద్దీన్, డీసీ రెడ్డి, కృష్ణశర్మ తదితరులున్నారు.

విద్యుత్ కోతలతో ప్రజల అవస్థలు వర్ణనాతీతం

కార్పొరేటర్ సాగర్ గౌడ్

విద్యుత్ ఏఈ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సాగర్ గౌడ్

బండ్లగూడ, జూన్ 7: విద్యుత్ కోతలతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని కార్పొరేటర్ సాగర్ పేర్కొన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అప్రకటిత విద్యుత్ కోతలు, రాత్రి సమయంలో విద్యుత్ సరఫరాను మెరుగుపర్చాలని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్‌కు ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోజంతా పనులు చేసుకుని వచ్చి నిద్ర పోదాం.. అనే సరికి కరెంట్ కట్ అవుతుందని, దీంతో నిరుపేదలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా రెండు మూడు గంటలు విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రజలు అనేక సమస్యలకు గురవుతున్నారని పేర్కొన్నారు. కరెంట్ లేక రాత్రి వేలల్లో ఆరు బయట పడుకోవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇందుకు స్పందించిన ఏఈ శ్రీనివాస్ కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, దానికి తగిన చర్యలు తీసుకుని విద్యుత్ సమస్యను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

బంజారాహిల్స్‌లో చోరీ

– వ్యాపారి ఇంట్లో 70 తులాల బంగారం మాయం

బంజారాహిల్స్, జూన్ 7: బంజారాహిల్స్‌లోని ఓ వ్యాపారి ఇంట్లో భారీ చోరీ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 8లో నివాసం ఉంటున్న గోపాల్‌దాస్ అగర్వాల్ వ్యాపారి. నెలరోజుల కిందట కుటుంబ సభ్యులు సుమారు 70 తులాల బంగారు ఆభరణాలు, బిస్కెట్లు ఇంట్లోని అల్మారాలో దాచారు. బిస్కెట్లలో కొన్నింటిని కరిగించి నెక్లెస్‌లు, గాజులు, ఇతర వస్తువులు తయారు చేయించారు. వాటిని బెడ్‌రూమ్‌లోని అల్మారాలో దాచి ఉంచారు. కాగా, ఫంక్షన్‌కు వెళ్లేందుకు గోపాల్‌దాస్ కుటుంబసభ్యులు సిద్ధమవుతున్న క్రమంలో అల్మారాలోని ఆభరణాల కోసం చూడగా అవి కనిపించలేదు. నెల రోజుల కిందట అల్మారాలో దాచిన ఆభరణాలు మాయం కావడంలో ఇంట్లో పని చేస్తున్న పనిమనుషుల పాత్ర ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ గురువారం రాత్రి గోపాల్‌దాస్ అగర్వాల్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇంట్లో పని చేస్తున్న నలుగురు పని మనుషులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

రోడ్డుపై బోల్తా పడ్డ కూల్ డ్రింక్స్ వాహనం

కూల్ డ్రింక్స్ డీసీఎం బోల్తా

వెంగళరావునగర్, జూన్ 7: కూల్ డ్రింగ్స్ లోడుతో వెళ్తున్న ఓ డీసీఎం వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. ప్రత్య క్ష సాక్షులు, స్థానికుల కథ నం ప్రకారం, కార్మికనగర్ సమీపంలోని బ్రహ్మ శంకర్ నగర్ నుంచి సుభాష్ చంద్రబోస్ వైపు ఎత్తైన రహదారి పైకి కూల్ డ్రింక్స్ లోడుతో డీసీఎం వాహనం వెళ్తుండ గా.. ఒక్కసారిగా డీసీఎం అ దుపు తప్పి బీభత్సం సృష్టించింది. ఈ నేపథ్యం లోనే బో ల్తాపడింది. కూల్ డ్రింక్స్ బాటిళ్లు రోడ్డు పై చెల్లాచెదురుగా పడిపోయాయి. ప్ర మాదం జరిగిన సమయం లో రద్దీ లేకపోవడంతో ఎవ్వరికీ ఎలాం టి ఇబ్బంది కలగలేదు. ర హదారికి ఇరువైపులా ఉన్న ఇంటి యజమానులు ఇం టి ముందు షెడ్లు వేయడం వల్ల రహదారి ఇరుకుగా మారి తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికు లు వాపోతున్నారు. డీసీ ఎం డ్రైవర్ స్వల్ప గాయాల తో బయటపడ్డాడు. పెద్ద ప్ర మాదం తప్పడంతో స్థానికు లు ఊపిరి పీ ల్చుకున్నారు.

Film Nagar Co-operative Housing Society Ltd.
Regd No.TAB:222, Film Nagar, Jubilee Hills, Hyderabad- 500 096.

ELECTION NOTICE

Election to the posts of (14) Managing Committee Members of the Society to be held on 19-06-2024 and the detailed Election programme is shown below.

S.No.	Programme	Date	Time	Venue
1	Filing of Nominations	11-06-2024 12-06-2024 13-06-2024	11am to 3.00pm	At the Seat of the Society. Meeting Hall, 2nd Floor, Film Nagar Society Complex, Jubilee Hills, Hyderabad.
2	Scrutiny of Nominations	14-06-2024	11 am onwords	
3	Withdrawal of Naminations	15-06-2024	Up to 5pm	
4	Date of Poll	19-06-2024	10am to 4pm	

For further details contact the under signed.
Hyderabad.
Date: 07-06-2024
Sd/- Smt. Atika Fatima
Assistant Registrar / Election Officer.
Mobile No. 9703440023.